

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఆదివారం,23 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
8 పేజీలు


## 'మావో'ల బంద్‌తో
# 'మన్యం'లో రెడ్ ఎలర్ట్!






- మావోయిస్టు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి
- ఆసుపత్రి వద్ద బంధుమిత్రులు పడిగాపులు
- ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసులు రక్షణ చర్యలు

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులు ఘటనలకు నిరసనగా ఈనెల 23వ తేదీన మావోయిస్టు పార్టీ నేతలు బంద్ పిలుపునిచ్చారు.మావోయిస్టు నేతలు భారీగా పోలీసు కాల్పుల్లో మృతి చెందిన నేపథ్యంలో జరుగుతున్న బంద్‌వల్ల పోలీసులు అప్రమత్తమై రక్షణచర్యలు చేపట్టారు.ఈనెల18,19తేదీల్లో జరిగిన రెండు ఎదురుకాల్పుల ఘటనలో 13మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా ఎదురు కాల్పుల ఘటనల్లో మృతి చెందిన మావోయిస్టు మృత దేహాలను రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గత మూడు రోజులుగా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.అయితేమృతదేహాల గుర్తింపు, పోస్టుమార్టం నిర్వహణలో జాప్యం జరగడంతో మృతదేహాల కోసం వచ్చిన బంధు మిత్రులు ఆసుపత్రివద్ద పడిగాపులు కాసారు. మృతదేహాల గుర్తింపు కోసం కొంతమందికి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి నిర్ధారించుకున్న తర్వాత మృతదేహాలనువారి బంధువులకు కుటుంబీకులకు అప్పగిస్తున్నారు. రంపచోడవరం డిఎస్పి జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఆసుపత్రి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తొలుత మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యులు హిడ్మా,అతని భార్యరాజే మృత దేహాలకు రెండురోజుల క్రితమే పోస్టు మార్టం పూర్తిచేసి వారి స్వగ్రామం సుకుమార్మృతదేహాలకు రెండు రోజుల క్రితమే పోస్టుమార్టం పూర్తి చేసి వారి స్వగ్రామం సుకుమా జిల్లాకు తరలించడం తోపాటు గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ఈ ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందిన మరో మావోయిస్టు నేత జోగారావు ఎలియాస్ టెక్ శంకర్ మృతదేహం

- తరువాయి 2లో..

## రైతున్న-మీకోసం వారోత్సవాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
# టెలికాన్ఫరెన్స్

-నవంబర్ 24 నుంచి 30 వరకు వారోత్సవాలు
-రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నవంబర్ 24 నుండి 29, 2025 వరకు " రైతున్న – మీకోసం"వారోత్సవాలు ప్రతిరైతు సేవాకేంద్రం పరిధిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి క్షేత్రస్థాయి వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన, మత్స్య మరియు అనుబంధశాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు జారీ చేస్తూ, ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి,ఆర్థికస్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా ఈ వారోత్సవాలు ఇంటింటి ప్రచారం కార్యక్రమంగా నిర్వహించ వలసి ఉందన్నారు.ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకునే విధంగా7రోజులపాటుహౌస్–టు–హౌస్‌ప్రచార కార్యక్రమం చేపట్టవలసి ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన ఐదు సూత్రాలుపై ఈప్రచారం చివరి మైలు వరకు చేరవలసి ఉందన్నారు. అందులో భాగంగా నీటి భద్రత,డిమాండ్

- తరువాయి 2లో..

## ప్రతిష్టాత్మకంగా పుట్టపర్తి సాయిబాబా
# శత జయంతి ఉత్సవాలు

- కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పండుగగా పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 23వ తేదీ ఆదివారం సత్య సాయిబాబా అసలు జన్మదిన వేడుకను అధికారికంగా నిర్వహించాలని ఆదే శించారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కేంద్రాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఈనెల 23న ఆదివారం బాబా అసలు జన్మదిన వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ ఉత్సవాలు ఈ నెల 19 నుండి 24 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు, ముఖ్యంగా ఈ నెల 23న బాబా అసలు జన్మదినం వేడుకలు అధికారికంగానిర్వహించాలనిరాష్ట్రప్రభుత్వం ప్రకటించింద న్నారు. ఈనెల 23వ తేదీన భగవాన్ సత్యసాయి బాబా జన్మదినం ప్రత్యేకంగా పండుగగా

- తరువాయి 2లో..

## గోపాలపురం గ్రామంలో
# కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమం



జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో శనివారం కొత్తపేట మాజీ శాసనసభ్యులు,డాక్టర్‌బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మరియు రాష్ట్ర కార్యదర్శి,కొత్తపేటనియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్,

- తరువాయి 2లో..

## ఈనెల 24 నుంచి డిసెంబర్ 03 వరకు
# జిల్లాలో రైతన్న - మీకోసం కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :**ఈ నెల24 నుంచి డిసెంబర్ 03వ తేదీ వరకు రైతన్న–మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు రైతన్న–మీకోసం కార్యక్రమం కింద జిల్లాలోని వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధాకారులు రైతు సేవా కేంద్రం స్థాయిలో ప్రతి రైతు ఇంటిని సందర్శించడం జరుగుతుందన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, దిగుబడులు,వారిఅవసరతల సమాచారాన్ని కల్టివేటర్ యాప్ ద్వారా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

- తరువాయి 2లో..

# బాల్య వివాహాలతో తీవ్ర నష్టం

- బాలికల సంరక్షణ అందరి బాధ్యత
- బాలికలకు భవిష్యత్తు బాటలు వేద్దాం
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తు బలవుతుందని, వారి సంరక్షణ అందరి బాధ్యతని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల శనివారం బాల్య వివాహాల నిర్మూలనపై సిడిపివో అరుణ సూచనల మేరకు పర్యవేక్షకురాలు రాధ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరూ సహకరించాలన్నారు.అటువంటి వాటికి పాల్పడిన, సహకరించిన చట్టరీత్యా శిక్షారులని గుర్తు చేశారు. అవగాహన లోపంతో చేస్తున్న పనులకు భావి తరాలు నష్టపోతున్నాయన్నారు. పెళ్లి వయసుకు ముందే వివాహం అనేక పర్యవసానలకు దారి తీస్తుందన్నారు. ఎవరు బాల్యవివాహాలకు పాల్పడినా సచివాలయాల్లో మహిళ పోలీసులకు, స్థానిక ఐసీడీఎస్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే బాల్య వివాహాలు అరికట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, శైలజ, పద్మ, సచివాలయం మహిళా పోలీసు లక్ష్మి పార్వతి, ఏఎన్ఎంలు అమ్మాజీ, నిర్మల,పద్మ,ఆశాకార్యకర్తఅన్నపూర్ణ,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 24 నుంచి డిసెంబర్ 03 వరకు జిల్లాలో రైతన్న - మీకోసం కార్యక్రమం

మొదటిపేజి తరువాయి

ఆధునిక వ్యవసాయ పద్ధతులు,రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతరత్రా అంశాలను ఈ కార్యక్రమంలో వివరించాలన్నారు. అదేవిధంగా పంచసూత్రాలను సాగులో అమలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక టీంలను నియమించి ఇంటింటికీ వెళ్లి జియో-ట్యాగింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ 24 నుంచి 29 వరకు ఆరు రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు ఇంటిని సందర్శించడం, 30 నుంచి డిసెంబర్ 03 వరకు రైతుల నుంచి సేకరించిన వివరాలను విశ్లేషణ చేయడం, చివరి రోజు డిసెంబర్ 03న రైతు సేవా కేంద్రాల్లో స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి రబీ 2025-26, ఖరీఫ్-2026, రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో రైతన్న - మీకోసం కార్యక్రమ విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, మార్కెటింగ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ప్రతిష్ఠాత్మకంగా పుట్టపర్తి సాయిబాబా శత జయంతి ఉత్సవాలు

మొదటిపేజి తరువాయి

నిర్వహించబడుతుందన్నారు. రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక ప్రముఖులు 5రోజులపాటు జరిగే ఈఉత్సవాల్లో పాల్గొంటున్నారన్నారు.భగవాన్ బోధనలతో ప్రజలలో ప్రేమ,సేవ, సాంత్వన ప్రేరేపించే ఈ ఉత్సవాలు మనందరికి ఆధ్యాత్మిక దిక్సూచిగా నిలుస్తాయన్నారు. వసుదైవ కుటుంబం,సేవాభావన,విశ్వశాంతి శ్రీసత్యసాయిబాబా ఉపదేశాలను గౌరవిస్తూ భక్తులు సేవాదళ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.ఈశత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 100 రూపాయల నాణెం, ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేయడం ద్వారా శ్రీ సత్యసాయి బాబా సేవ శాంతి మానవత్వం యొక్క మహత్తును కేంద్రం గుర్తించిందన్నారు.శ్రీ సత్యసాయిబాబా జీవితం సందేశం ప్రజలకు విశ్వశాంతి, మానవ సేవకు దారి తీసిందన్నారు.

## ప్రజలకు పారదర్శకతను చేరువ చేయడమే గ్రామ సభల ఉద్దేశం



**గోపాలవరం, మేజర్ న్యూస్:**గ్రామస్థాయిలో పారదర్శకతను ప్రజలకు చేరువ చేయడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని డ్వామా పిడి ఎం. నాగ మహేశ్వరరావు అన్నారు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి .రాజ్ మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కోరుకునే వారికి నూతన జాబ్ కార్డులను మంజూరు చేసి వెంటనే పని కల్పించవలసినదిగా ఏపీఓను ఆదేశించారు. ఇటీవల ఈ కేవైసీ కారణంగా రద్దయినా లేదా తొలగించిన జాబ్ కార్డులను పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధి శ్రామికులు ప్రజలు గ్రామ సభలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఓ జే. వి. రమణ, పంచాయతీ కార్యదర్శి వి.అనురాధ, ఉపాధి హామీ శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం -పిప్పర రవి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి గ్రామంలో ఇందిరమ్మ కాలనీ లో 20 లక్షలు రూపాయలు డిఎంఎస్ నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు నవంబర్ 22వ తేదీ శనివారం కూటమి నాయకులు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆశీస్సులతో పెరవలి మండలం అభివృద్ధిలో దూసుకెళ్తుందని అన్నారు. ఒక ప్రక్క సీసీ రోడ్లు, మరో ప్రక్క డ్రైనేజిల నిర్మాణంతో గ్రామాల రూపురేకలు మారుతున్నాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలుకు అభివృద్ధి, సంక్షేమం సమపాలలో అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం తట్ట మట్టి కూడా ఏ గ్రామంలో వేయలేదని మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో కొన్ని కోట్ల రూపాయలు నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తున్నారని అన్నారు. పెరవలి మండలంలో 2 కోట్ల రూపాయలు తో వివిధ గ్రామాలలో డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్స్‌తో డ్రైనేజీ లు నిర్మించి కొన్ని సంవత్సరాలనుండి మురుగునీటితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పరిష్కారం చూపించారని అన్నారు. ముందుగా సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మాజీ మండలం అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి, టీడీపీ గ్రామ అధ్యక్షులు మానికిరెడ్డి మురళీకృష్ణ, జనసేన గ్రామ అధ్యక్షులు వీరవల్లి శ్రీను, కూటమి నాయకులు ఎంపీటీసీ రాపాక ప్రమీల, రాపాక శేఖర్, మారిశెట్టి రాంబాబు,నాగిరెడ్డి నాగేశ్వరావు, సలాది శ్రీహరి,సెక్రటరీలు శ్రీమన్నారాయణ, ఎ. కనకదుర్గ, కుమార్ ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మావో'ల బంద్‌తో 'మన్యం'లో రెడ్ ఎలర్ట్ !

మొదటిపేజి తరువాయి

పోస్టుమార్టం తర్వాత శ్రీకాకుళం జిల్లాకు తరలించారు. మిగతా వారంతా ఛత్తీష్ ఘడ్ రాష్ట్రానికి చెందినవారు కావడంతో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలు వారి బంధువులకు గ్రామస్తులకు అప్పగిస్తున్నారు.బంద్ నేపథ్యంలో పోలీసులు గట్టీ రక్షణ చర్యలు చేపట్టారు. రెండు ఎన్‌కౌంటర్ ఘటనల్లో మావోయిస్టు కీలక నేతలు హతమవ్వడంతో నక్సల్స్ ప్రతీకార చర్యలకు పూనుకోవచ్చుననే ఉద్దేశ్యంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ కీలక నేతలను కోల్పోవడం,క్యాడర్ చాలావరకు లొంగిపోవడంతో బందప్రభావం అంతగా ఉండకపోవచ్చునని పలువురు భావిస్తున్నారు.

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలు విస్రృతంగా కొనసాగడం, దీంతో ప్రత్యేక పోలీసు దళాలు గాలింపు చర్యలు చేపట్టడంతో మావోయిస్టులు ఆంధ్రఅటవీ ప్రాంతాలను షెల్టర్‌జోన్‌గా వినియోగించుకుంటున్నారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, చత్తీస్‌ఘడ్ మూడు రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక పోలీసు దళాలు సంయుక్త ఆపరేషన్లు నిర్వహించడంతో మావోయిస్టు ఉద్యమానికి పెద్దఎదురుదెబ్బలు తగులుతున్నాయి.

గత రెండు దశాబ్ధాలుగా తూర్పు కనుమల్లో మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రశాంత వాతావరణం నెలకొన్నప్పటికీ మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల ఘటనలతో మన్యంలో మళ్ళీ వాతావరణం భయానకంగా మారింది.

## రైతున్న-మీకోసం వారోత్సవాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి టెలికాన్ఫరెన్స్

మొదటిపేజి తరువాయి

ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు అనే విషయాన్ని స్పష్టంగా రైతులకి అవగాహనా కల్పించడం ముఖ్యం అన్నారు.

-షెడ్యూల్ & కార్యాచరణ: నవంబర్ 24 నుండి 29 వరకు రైతుల ఇళ్లను సందర్శిస్తారు. నవంబర్ 30నుండి డిసెంబర్2వరకు సందర్శనల ద్వారా సేకరించిన డేటాను సమీకరించి వాటిపై విశ్లేషణ చేయాలన్నారు. డిసెంబర్ 3న 2026-27 సంవత్సరానికి చెందిన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ప్రతి రైతు సేవా కేంద్రంలో కార్యశాల నిర్వహించాలన్నారు.గ్రామస్థాయిలో రైతుసేవాకేంద్రం ద్వారా నిర్వహించే ఈప్రచారంలో ఆర్ఎస్‌కే సహాయకులు,పశుసంవర్ధక /మత్స్య సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, ప్రగతిశీల రైతులు,. ప్రాథమిక వ్యవసాయ కమిటీలు, నీటి వినియోగదారులు సంఘాలు ప్రతినిధులు,మార్కెట్ కమిటీ సభ్యులను భాగస్వామ్యం వివరించారు.

ప్రతి 3కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి, ఒక బృందం రోజుకు 30 క్లస్టర్లు (90ఇళ్లు) సందర్శిస్తుందన్నారు. ఆరురోజుల ప్రచారంలో మొత్తం 540 కుటుంబాలు కవర్ చేస్తారు.ఈ సందర్శనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం లేఖ, కరపత్రం అంద జేయన్నారు. APAIMS యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఇంటింటి ప్రచారంలో రైతుల నుంచి సేకరించిన సూచనలు, ఫిర్యాదులను నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు పూర్తిగా విశ్లేషించి, డిసెంబర్ 3న ఆర్ఎస్‌కే స్థాయి వర్క్‌షాప్‌లో 2026 - 27 కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయాలన్నారు.

ఈటెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి కె.శ్రీనివాస్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్.మల్లిఖార్జున రావు,జిల్లా మత్స్య అధికారి టి.నిర్మలాకుమారి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గోపాలపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమం

మొదటిపేజి తరువాయి

బొక్క వెంకటలక్ష్మి, శాఖ ప్రసన్నకుమార్, కుడుపూడి శ్రీనివాసరావు, దొమ్మేటిఅర్జున్ రావు, ఎస్విజి కృష్ణారెడ్డి,పడాల నాగ మోహన్ రెడ్డి, ఏనుగుపల్లి నాగార్జున జనిపిరెడ్డి, కృష్ణంరాజు, మాణిక్యాలరావు, రామారావు,ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ లోపం...అన్నీ కలుషితమయం - బాబి



కాకినాడ, మేజర్ న్యూస్ : పర్యావరణం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడంతో నేడు నీరు, గాలి, భూమితో పాటు అన్ని కలుషితమైపోయిందని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.వీరభద్రారెడ్డి (బాబి) ఆవేదన వ్యక్తం చేశారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ అధ్యక్షతన రోటరీ జాయింట్ మీటింగ్ జరిగింది. ముఖ్యంగా పాల్గొన్న బాబి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రద్ధ కనబరచక పోవడం వల్ల నేడు మానవాళి జీవనం ప్రమాదం అంచున ఉందని వివరించారు .అధిక ఆహార ఉత్పత్తిలో భాగంగా రసాయనాలు వినియోగించి సాగు చేయడంతో భూసారం పూర్తిగా నశించిపోతోందని మనం తీసుకునే ఆహారం కూడా కలుషితమై కొత్త సమస్యలకు దారితీస్తోందని బాబీ అన్నారు. ఈ కలుషిత ప్రభావంతో నేడు సముద్రంలో జీవించే జీవరాసులు సైతం అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని స్వీకరించే మనుషులు కూడా ఆ కలుషిత పదార్థాలను భుజించే పరిస్థితి నేడు ఉందన్నారు. మొక్కల సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం అభివృద్ధి పేరిట క్రమంగా వృక్షాలను అవసరాలకు నరికి వేయడంతో సమతుల్యత లోపించి వాయు కాలుష్యం అధిక స్థాయికి చేరుకొందని ఆందోళన వ్యక్తం చేశారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు అంతర్జాతీయ రోటరీ తీసుకుంటున్న చర్యలు అందిస్తున్న సహకారాలను వివరించారు. గ్లోబల్ గ్రాంట్ల ద్వారా కూడా పర్యావరణ పరిరక్షణకు రోటరీ సంస్థ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోటరీ క్లబ్బులను భాగస్వామ్యం చేస్తుందని బాబి వివరించారు. ప్లాస్టిక్ వాడకాల పెరిగిపోవడం నివారించేందుకు శ్రద్ధ కనబరచకపోవడంతో జరుగుతున్న అనేక అనర్థాలను వివరించారు .మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా మారితోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోటరీ ఎలైట్, రోటరీ గ్రీన్ సిటీ, రోటరీ సెంట్రల్, రోటరీ స్మార్ట్ సిటీ ప్రతినిధులు అందరూ కలిసి ఎం.వీరభద్రారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తి, తాళ్లూరి శ్రీనివాసరాజు, బ్లూ స్టార్ రవి, చెలికాని సూర్యారావు, ఉమామహేశ్వర రావు, నల్లమిల్లి మాచారెడ్డి, చిరంజీవి రెడ్డి, ప్రముఖ న్యాయవాది స్వామి శేఖర్, భమిడిపాటి శ్రీకృష్ణ, మాజేటి పవన్, డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, డాక్టర్ పరుశురామ్, లంక సాయిబాబు, సత్తి రవి రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎటపాక తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో గల కార్యాలయాని శనివారం సమాచార హక్కు చట్టంలోని సెక్షన్-2 ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సంస్థ రాష్ట్ర సమన్వయకర్త గంగాధర కిశోర్ కుమార్ రికార్డుల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది ఎటపాక మండలంలోని లక్ష్మీదేవిపేట రెవెన్యూ గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూముల వివరాల కొరకు సహా చట్టం కింద దరఖాస్తు చేసినా ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌లో రెండవ అప్పీలు చేశాడు. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్ నోటీసులు జారీ చేయడంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎమ్మార్వో కొప్పిశెట్టి శ్రీనివాసరావు దరఖాస్తుదారుణ్ణి రికార్డుల తనిఖీ కోసం ఆహ్వానించాడు. ఇందులో భాగంగా ఎటపాక మండలం లక్ష్మీదేవి పేట రెవెన్యూ గ్రామానికి సంబంధించిన కేవలం ఆరు రికార్డులు మాత్రమే లభ్యంగా ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం ఇవి మాత్రమే తమ కార్యాలయానికి ఇచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. దరఖాస్తులో కోరిన నాల సర్టిఫికెట్లు, గతంలో పని చేసిన ఎమ్మార్వో తడికపల్లి పృథ్వీ టూర్ డైరీ వివరాలు కార్యాలయంలో లభించలేదని, సమాచార హక్కు దరఖాస్తుకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పూర్వ మండల రెవెన్యూ అధికారి తడికపల్లి పృథ్వీపై చట్టపరమైన చర్యల కోసం కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు దరఖాస్తుదారుడు తెలిపాడు.

# ఆదిత్యలో ఘనంగా ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆదిత్య డిగ్రీ&పి.జి.కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని అనేక పోటీలు నిర్వహించారు. ఈ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మండపేట లైబ్రేరియన్ పి.వెంకన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని, ఆధునిక సాంకేతిక విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందుతున్నప్పటికి గ్రంథాలయాల ప్రాధాన్యత ఎప్పటికి అలాగే ఉంటుందని, భవిష్యత్ తరాలకు విజ్ఞాన సమాచారాన్ని అందించడానికి గ్రంథాలయాలను పరిరక్షించాలని, లైబ్రరీ ఈ-రిసోర్స్‌స్ ఎన్-లిస్ట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు ఎన్‌రోల్ అవ్వాలి, ఎన్-లిస్ట్ ద్వారా విద్యార్థులు ఇన్‌ఫార్మేషన్ సులభతరం అని ఆయన తెలిపారు.ఆ కార్యక్రమనికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పుస్తకలు, మ్యాగజైన్‌లు, వార్త పత్రికలు, డిజిటల్ వనరులు వంటి వేలాది విద్యావనరులకు సులభంగా అందిస్తాయి అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల సెక్రటరీ డా॥ యన్. సుగుణ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు పఠనాశక్తిని పెంపొందిస్తాయని, సమాజంలో మరుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునేందుకు ప్రతీ ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని అని ఆమె తెలిపారు.

# రమేష్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ హరీష్



రావులపాలెం, మేజర్ న్యూస్ : ఇటీవల మరణించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు వెంకట సత్య సూర్య అచ్యుత రామరాజు (రమేష్ రాజు) ఇటీవల మరణించడంతో రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో వారి స్వగృహంలో ఆయన కుటుంబ సభ్యులను అమలా పురం ఎంపీ హరీష్ బాలయోగి పరామర్శించారు. రమేష్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ఎంపీ హరీష్ బాలయోగి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల రామకృష్ణ, చిలువూరు సతీష్ రామకృష్ణ రాజు, సాధనాల శ్రీనివాస్, సాధన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ భక్తుల నామస్మరణ మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు నామస్మరణతో తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ తిరుచి సేవా కార్యక్రమంలో వేద పండి తులు, ఆలయ అర్చకులు దేవస్థానం అధికారులు,భక్తులు, గణపతి పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ



అమలాపురం, మేజర్ న్యూస్ : కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమలాపురం జడ్పీ బాయ్స్ హైస్కూల్ 150వ సంవత్సరం చేసుకుంటున్న సందర్భంలో స్కూలు ముఖద్వారం దగ్గర నూతన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాళ్లకూరి నాగబాబు, జిల్లా అధ్యక్షులు వాకచర్ల గుప్తా, కాళ్లకూరి గోపి కృష్ణ, సుగ్గు ప్రసాద్, బచ్చు ప్రభాకర్, నార్నేడివిల్లి భద్రం, ఎందూరి నాగేశ్వరరావు, పచ్చిగొళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మహారాణి బుచ్చి సీతాయమ్మ సేవలు చిరస్మరణీయం

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- 400 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ
- సభికులు అందరికీ అన్న సమారాధన



**శంఖవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా పెద్దాపురం సంస్థానం మహారాణి శ్రీ రాజా వత్సవాయి రాణి బుచ్చి సీతాయమ్మ బహదూర్‌ను 190 సంవత్సరాల తర్వాత కూడా ఇంత ఘనంగా స్మరించుకుంటూ ఉన్నామంటే ఆమె జన్మ చరితార్థం అయ్యిందని, ఆమె సేవలు, చరితం ఎప్పటికీ చిరస్మరణీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కీర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణా సారధ్యంలో నియోజక వర్గంలోని శంఖవరం మండలం కత్తిపూడిలోని బుచ్చి సీతాయమ్మ ధర్మసత్రంలో సీతాయమ్మ 190వ వర్ధంతి వేడుకలను శనివారం మధ్యాహ్నం 12.40 గంటలకు ఘనంగా నిర్వహించారు. తొలుత ధర్మసత్రం ప్రాంగణంలో సీతయ్యమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే సత్యప్రభ జ్యోతి ప్రజ్వలనం చేసారు. ఎమ్మెల్యే, ధర్మ సత్రం పాలక మండలి అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి, మిగతా సభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు సీతాయమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఆమెను స్మరించుకుంటూ ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం పాలక మండలి అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన సీతాయమ్మ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగించారు. సీతాయమ్మ సేవలను స్మరించుకుంటూ ఇంత వైభవంగా ఆమె వర్ధంతి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. ధర్మ సత్రానికి శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఉన్న భూములను కౌలుకు ఇచ్చి వాటిపై వచ్చే ఆదాయ వనరులతో ఇప్పటికీ కూడా సీతాయమ్మ పేరున ధార్మిక సేవలను సక్రమంగా కొనసాగించడం అభినందనీయం అన్నారు.

ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో ప్రతీ నెలా 9వ తేదీన శంఖవరం, పెదమల్లాపురం, రౌతులపూడి ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలను చేయించుకున్న మహిళలకు, వారి సహాయకులకు మధ్యాహ్నం పూట ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించాలని సత్రం అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి, పాలకవర్గం చేసిన ప్రతిపాదన అమలుకు తన వంతు సంపూర్ణ మద్దతు, సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన అంగీకారాన్ని తెలిపారు. రాష్ట్ర టిఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బద్ది రామారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్రం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి, పాలకవర్గం సభ్యులు గజ్జి వరలక్ష్మి, ఉమ్మి వనలక్ష్మి, చిట్రా శివభవాని, గవిరెడ్డి నాగలక్ష్మి, కామారెడ్డి కాశీ, దేవులపల్లి ఎన్వీఎస్ ప్రకాష్, పక్కుర్తి సతీష్, పెండ్యాల బేబీలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సత్రం కార్యనిర్వహణ అధికారి యర్రా వెంకటేశ్వర్రావు పర్యవేక్షణలో 400 మందికి అన్నదానం, వస్త్రదానం చేసారు.

ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల ప్రజా పరిషత్తు మాజీ అధ్యక్షుడు ఇటంశెట్టి సూర్య భాస్కర్, శంఖవరం మండల మాజీ ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్ నడిగట్ల ఏడుకొండలు. శరణం అన్నపూర్ణ, బర్ల ఎతుమని తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఏజెంట్ బాధితురాలు క్షేమంగా భారత్ చేరిక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** దుబాయ్ దేశము నందు నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయిన ఉప్పలగుప్తం మండలం పెద్దగాధ విల్లికి చెందిన ఎం.మంగాదేవి ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ఆమె కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్‌ను ఆశ్రయించగా, వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రాన్ని ఆదేశించగా కేసీఎం సిబ్బంది బాధితురాలితో మరియు సంబంధిత ఏజెంట్‌తో సంప్రదింపులు జరిపి ఆమెను క్షేమంగా ఇండియాకు చేర్చడం జరిగిందని నోడల్ అధికారి కే.మాధవి, మేనేజర్ జి.రమేష్ లు తెలిపారు.

స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లభించక కుటుంబాలను విదేశాలకు వెళ్లి పోషించుదలుచుకునేవారు విదేశాలకు వెళ్లి స్థిరపడాలని ఆలోచనతో ఇరుగుపొరుగు వారి సలహా మేరకు దుబాయ్ వెళ్లాలని నిర్ణయించుకున్న మంగాదేవి ఒక నకిలీ ఏజెంట్ చెప్పిన మాటలతో మోసపోయిందని, 11 మే 2025 న దుబాయ్ వెళ్లిందని, అక్కడ 3 నెలల 15 రోజులు ఒక ఇంటిలో పనికి కుదిర్చారని అక్కడ ఆ ఇంటి యజమాని చాలా ఇబ్బంది పెడుతూ, ఒత్తిడి చేస్తూ ఉండేదన్న విషయాన్ని ఏజెంట్ దృష్టికి తీసుకురాగా ఆయన అటు ఇటు తిప్పుతూ ఆ ఇంటికి, ఈ ఇంటికి అని చాలా ఇబ్బందులు పెట్టారని, చాలా రోజులు హవాలా ఆఫీస్‌లోనే భోజనం కూడా పెట్టేవారు కాదని, ఈ క్రమంలో ఆరోగ్యం చెడిపోయి చాలా ఇబ్బందులు గురి అవుతున్న సందర్భంలో మా కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వారు వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా ఏజెంట్‌తో సంప్రధింపులు జరిపి ఇండియా రప్పించడం జరిగిందని వారు తెలిపారు. నకిలీ ఏజెంట్లతో జాగ్రత్తగా ఉండాలని, అధికారిక చానల్స్ ద్వారా మాత్రమె విదేశాలకు వెళ్లేవారు సంప్రదింపులు జరపాలని సూచించారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు సూచనల మేరకు సిఐ పి.విజయశంకర్ పెద్దాపురం మండలంలోని దివిలి గ్రామంలో గల బి.ఎస్.ఆర్. కాలేజిలో విద్యార్ధులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ విజయశంకర్, ఎస్సై వి.మౌనికలు మాట్లాడుతూ విద్యార్ధులకు రోడ్డు భద్రత మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జెఎన్టీయుకెలో రెండవరోజు 'ఫార్మాఫ్యూజన్ 2కె25'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్, ఐఎస్‌టి, జెఎన్‌టియుకెలో ఫార్మాఫ్యూజన్–2కె25 రెండవ రోజు వేడుకలలో ఫార్మా ఇండస్ట్రీ ప్రముఖులు మరియు వైద్య రంగ ప్రముఖులు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో లైఫ్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోర్ట్ చైర్మన్, స్వార్ధభారతి ఎస్‌పిఈఎల్–జిసి ట్రస్ట్ ప్రముఖులు డా॥ వై.మోహనరావు విద్యార్ధులకు వ్యక్తిత్వ వికాసానికి పునాది అయిన సత్య శోధన–శక్తి సాధన గురించి వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్, సత్యస్కాన్ సెంటర్, కాకినాడ డా॥ వెంకట రమణ ఆరోగ్య ప్రాముఖ్యత కోసం క్లుప్తంగా ప్రసంగించారు. శ్రీఖీ×ఖూ ఫార్మాస్యూటికల్ ప్లాంట్ హెడ్ ఎస్. లక్ష్మీనారాయణన్ ఫార్మా పారిశ్రామిక ఎస్‌వోపీలు మరియు జిఎంపిలను కచ్చితంగా అనుసరిస్తూ కొత్తగా మారుతున్నసాంకేతికతలను స్వీకరిస్తూ,ఇండస్ట్రీ 5.0 యుగంలో నైపుణ్యాలనుఅభివృద్ధి చేసుకొంటూపురోగతిని సాధించాలని వివరించారు. LYFIUS ఫార్మాసూటికల్స్ జనరల్ మేనేజర్ ఎం.వేణుగోపాల్ భారత దేశం సరిపడిన ఉత్పత్తులను దేశంలోనే సరఫరా ఉత్పత్తి చేస్తూ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీగారి "మేక్ ఇన్ ఇండియా" విధానాన్ని అనుసరించడం ద్వారా త్వరలోనే మన భారతీయ ఫార్మా పారిశ్రామిక రంగం ఆవిష్కరణల్లో అగ్రస్థానంలో నిలుస్తుందని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్ధులు, ప్రొఫెసర్లు, డైరెక్టర్లు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్ధులకు డైరెక్టర్, స్టూడెంట్ ఆఫైర్స్‌ప్రొఫెసర్ ఎ.కృష్ణమోహన్ మరియు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.భవానిచే సర్టిఫికెట్స్ మరియు మోమెన్టోస్ అందచేశారు.

# 2.3 లక్షల కోట్లు అప్పులు చేశారు

- మెడికల్ కాలేజీలకు 5 వేల కోట్లు ఇవ్వలేరా
- కూటమి తీరుపై వైసీపీ ఇంచార్జి శ్రీకాంత్ ఫైర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలో దాదాపు 2.3 లక్షల కోట్లు అప్పులు చేసిందని, కనీసం ఐదు వేల కోట్ల కేటాయిస్తే మెడికల్ కాలేజీలు పూర్తయ్యేయని అమలాపురం వైసిపి ఇన్చార్జ్ పినిపే శ్రీకాంత్ అన్నారు. జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర ఆధ్వర్యంలో సూర్యానగర్ రామాలయం వద్ద జరిగిన రచ్చ బండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ, బొమ్మి ఇజ్రాయల్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీరును ఎండగట్టారు. మాజీ ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ అధినేత ఆదేశాలతో మెడికల్ కళాశాల ప్రవైటీకరణ అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, చెల్లుబోయిన శ్రీనివాస్, వంటెద్దు వెంకన్నయుడు, ఇళ్ల శేషారావు, వైస్ చైర్మన్ నానిరాజు, గొవ్వాల రాజేష్, వంగా గిరిజాకుమారి, దూడల ఫణి, సుదా గణపతి, ఖాదర్, మద్దింశెట్టి ప్రసాద్, భరణి కాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆంగ్లం చాలా ముఖ్యం -తేజ రెడ్డి





**– రావులపాడు హైస్కూల్‌కు దాతల సహకారం**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇంగ్లీష్ తప్పనిసరిగా నేర్చుకోవాలి అప్పుడు మాత్రమే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ప్రముఖ పారిశ్రామికవేత్త తేజరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రావులపాడు హై స్కూల్ విద్యార్థులకు శనివారం ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదనరావు అధ్యక్షతన సమావేశంలో సమావేశంలో యం.వీర రాఘవరెడ్డి సహాయంతో 180 మంది విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు అందించే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పరిశ్రమకవేత్త తేజ రెడ్డి ఉచిత భోజన నిర్వహణ పథక కర్త తేజరెడ్డి ఈ మాట్లాడుతూ రావులపాడు హైస్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపించి జిల్లా స్థాయిలో సాధించిన విజయాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఆ విధంగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను అభినందిం చారు. పాఠశాల అభివృద్ధికి ముచ్చట చెంది విద్యార్థులకు పాఠశాలకు ఒక వేదికను నిర్మించేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.
మరొక దాత ఈ స్కూల్ విద్యార్థులు అవసరాలకు కంప్యూటర్ ప్రింటర్‌ను పవన్ రెడీమెడ్ మూర్తి బహుకరించగా, జనసేన కార్యకర్తలు విద్యార్థులు దాహంను తీర్చడానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేశారు. అలాగే వెంకట సాయి హెూమ్ నీడ్స్ అధినేత వెంకటరమణ ఒక బీరువాను పాఠశాల అవసరాలకు హుకరించారు. అలాగే జిల్లా స్థాయిలో జిఎస్టీపై మరియు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్తానం సాధించిన విద్యార్థులకు అలాగే ఎస్‌జిఎఫ్ గేమ్స్ మండల లెవిల్ విన్నర్స్‌కు బహుమతులు పెచ్చటి చిన్నారావు బహుకరించినారు.
విద్యార్థులు ఆడుకోవడానికి అవసరమైన ఆటస్థలం గ్రామ పెద్దలు గోపాల్ కృష్ణ ఇవ్వగా ఆ స్థలంలో వాలీబాల్, షెటిల్, టెన్నికాయట్, నెట్ బల్ కోర్టులను తేజరెడ్డి, కనికి రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రాజు, గ్రామ సర్పంచ్ సత్యదేవి బాబ్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు ఆశ కిషోర్, మాజీ సర్పంచ్ నెక్కంటి వెంకన్న, వార్డ్ మెంబర్ నాగార్జున, ఉపాధ్యాయులు పి.వి.గిరి, సునీత, జ్యోతి బసు, కె.వి.శేఖర్, సత్యవతి, వీరవేణి, మేరీ జోన్స్, వసుందర, ఆంజనేయులు, సుజాత, వెంకట లక్ష్మి, గోపాల్ కృష్ణ, పద్మజ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవస్వామి ఆలయ అభివృద్ధి పనులకు విరాళం

**– స్వామి వారి సన్నిధిలో ప్రముఖులు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌సి కమీషన్ సెక్రటరీ ఎస్.చిన్నరాముడు, డిప్యూటీ డైరెక్టర్ ఆర్కియాలజీ, విజయవాడ సురేష్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం చేయించి ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి జూనియర్ శ్రీ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో సత్కరించారు.నిత్యాన్నదాన పథకానికి భీమవరంకు చెందిన కంచిరాజు వేంకట సందీప్ రూ.10,116లు; శ్రీకాకుళం చెందిన వై.భరత్ కుమార్, సంధ్యారాణి, దంపతులు ఆలయ అభివృద్ధి పనులకు నిమిత్తం రూ.12,500లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ




మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో సత్కరించారు.

# ఈ నెల 26వ రాజోలులో పవన్ కళ్యాణ్ పర్యటనపై సమీక్ష





**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ పర్యటన రాజోలు నియోజ కవర్గం లో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించ డానికి జిల్లా యంత్రాంగం భద్రతా చర్యలను బలోపే తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు శనివారం పర్యటన ఏర్పాట్లపై స్థానిక శ్రీమతి లింగోలు సత్యనా రాయణ విజయలక్ష్మి కళ్యాణ వేదిక నందు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్టార్ ఇమేజ్ ఉన్న ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ క్యాడర్, అభిమానులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. స్టార్ ఇమేజ్ కలిగిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వస్తున్నారని, అభిమానులు, పార్టీ క్యాడర్ సంయమనం పాటిస్తూ పర్యటనలు విజయవంతం గావించాలన్నారు. శివకోడు సభా ప్రాంగణము వద్ద సుమారు పదివేల మంది పాల్గొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పల్లె పండుగ 2.0 కార్యక్రమం కావున కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమాల శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేలా సభాస్థలి వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం విచ్చేస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధులు బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టి పర్యటన దిగ్విజయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో ఉపాధి గ్రామ సభలు

**– పాల్గొన్న ప్రజాప్రతినిధులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఎపిఓ డి.సుధీర్, జెఇ సతీష్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎం.జి. ఎన్.ఆర్.ఇ.జి.ఇ.ఎస్. గ్రామ సభలు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల అధ్యక్షతన శనివారం జరిగాయి. దీనిలో భాగంగా ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు ఇకెవైసి కాని వారి జాబితాను గ్రామ సభలో ప్రదర్శించడం జరిగింది. వీటిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించడం జరుగుతుందని, ఎన్.ఆర్.ఇ.జి.ఇ.ఎస్. అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని సిరివాడ, గుడివాడ గ్రామాలలో జెఇ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఎన్.ఆర్.ఇ.జి.ఇ.ఎస్. సిబ్బంది, జాబ్ కార్డుదారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

**– ఎమ్మెల్యే చినరాజప్ప**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌లు నిరంతరం శ్రమిస్తున్నారని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం పెద్దాపురం పట్టణంలో స్థానిక పాశిల వీధిలో గల వెలమ కమ్యూనిటి హాలు నందు పెద్దాపురం నియోజకవర్గంలోని గృహ నిర్మాణదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం గృహ నిర్మాణ శాఖ డిఇ సువర్ణరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని గృహ నిర్మాణ మంజూరు పత్రాలను ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు, హౌసింగ్ ఏఇ ఒగ్గు శ్రీనివాసరావు, సిబ్బంది లక్ష్మణరావు, శ్రీరామ్,సచివాలయ ఎమినిటి సెక్రటరీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మహారాణి బుచ్చి సీతాయమ్మ ఆశయం మహెూన్నతమైనది

**– ఎమ్మెల్యే చినరాజప్ప**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మహారాణి బుచ్చి సీతా యమ్మ సేవలు భావిత రాలు కూడా గుర్తించుకునేలా చర్యలు తీసుకోవ డం జరుగుతుందని, అలాగే బుచ్చి సీతాయమ్మ ఆశయం ఎంతో మహెూన్నతమైనది అని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక మహారాణి సత్రం నందు మహారాణి బుచ్చి సీతాయమ్మ 190వ వర్ధంతి వేడుకలు కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొని బుచ్చి సీతాయమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం పేదలకు వస్త్రదానం, అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కూటమి నాయకులు, సత్రం సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పరిధిలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతి నెహ్రూ అన్నారు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో రైతన్న నీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 24 నుంచి 29 వరకు అన్ని గ్రామాల్లో పూర్తిగా రైతుల కుటుంబాలని కలిసి వారి యొక్క వ్యవసాయ విధానాలు పాటించవలసిన మెరుగైన పద్ధతులపై సమీక్ష నిర్వహించాలన్నారు. వారికి ప్రభుత్వ నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దిగుబడి రావడానికి అభ్యుదయ వ్యవసాయం చేయడానికి కావలసిన సూచనలు చేసవారి సమస్యల్ని తెలుసుకొని నమోదు చేసి ఉన్నతాధికారికి నివేదించే ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు దైవకుమార్ కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శశిబిందు నియోజకవర్గ 4 మండలాల వ్యవసాయ అధికారులు, జగ్గంపేట ఉద్యాన శాఖ అధికారిని పాల్గొన్నారు.రోజుకి 90వ్యవసాయ కుటుంబాలను ప్రతి గ్రామాల్లోనూ కలిసి ఆరు రోజులు ఆవిధంగా 540 వ్యవసాయ కుటుంబాలను ఆగ్రామంలో పూర్తిగా వ్యవసాయ చర్చ జరిపి ఆ నివేదికలను యాప్లో పంపించి వారికి కావాల్సిన వసతులు ఇతర సహాయాన్ని నమోదు చేసుకుని దానిపై నివేదిక తయారు చేయాలి మూడో తేదీన ఈ విధంగా సేకరించిన గ్రామ వివరాలతో సమీక్ష నిర్వహించి సంగ్రాహక నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు రైతు సేవ కేంద్రం అధికారి నివేదించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్ని గ్రామాలకు 4 మండలాల్లో జరిగేవి ప్రతిరోజు సమీక్షిస్తానని దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖతోపాటు ఉద్యాన శాఖ పశుసంవర్ధక శాఖ శరికల్చర్ అధికారులు అందరూ పాల్గొని రైతులకు సత్ఫలితాలు వచ్చే విధంగా సహాయపడాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపికార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణిబాబు, నాలుగు మండలాల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎస్ నరసింహ,శ్రీలక్ష్మి, సుధా మాధురి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలకు రాష్ట్రంలో ఆరోగ్య ర్యాంకింగ్స్‌లో తూర్పు గోదావరికి అగ్రస్థానం

- కలెక్టర్ కీర్తి చేకూరి
- డిఎమ్‌హెచ్‌వో వెంకటేశ్వర రావు



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2025 వరకు విడుదల చేసిన జిల్లాల వారీ పనితీరు గణాంకాలను అనుసరించి తూర్పు గోదావరి జిల్లా 75.54 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడం అత్యంత గర్వకారణమని కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందించిన సేవల నాణ్యత, క్షేత్ర స్థాయి పని తీరు, ఆరోగ్య ప్రచార కార్యక్రమాల అమలులో చూపిన క్రమశిక్షణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ర్యాంక్ జిల్లా టీమ్ కష్టానికి ప్రతిఫలమని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఈ ర్యాంక్‌తో ఆగిపోకుండా రాబోయే నెలల్లో శాతం సాధనను మరింతగా పెంచే దిశగా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. మనపై మరింత బాధ్యత పెరిగిందని, వొచ్చిన ర్యాంకు నిలబెట్టుకునే దిశగా అన్ని విభాగాలు ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఈ విజయాన్ని సాధించడంలో కలెక్టర్ కీర్తి చేకూరి గారి సమగ్ర మార్గదర్శకం, నిరంతర పర్యవేక్షణ, సమన్వయకర్తృత్వం కారణంగానే సాధ్యమైందని జిల్లా వైద్య &ఆరోగ్య అధికారి డా.కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లాలోని ఆరోగ్య సేవల ప్రతి విభాగం ప్రోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, పారా మెడికల్ సిబ్బంది, ANMs, ASHAs, సూపర్వైజర్లు, ICDS టీమ్స్, ఫీల్డ్ వర్కర్లుఅందరి కృషిని ఒకే దారిలో నడిపించి, లక్ష్యాలను చేరుకునేలా చేసిన కలెక్టర్ మార్గదర్శకం జిల్లా ర్యాంక్‌ను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానానికి చేర్చిందని డీఎంహెచ్‌వో వివరించారు. అలాగే, జిల్లా ఆరోగ్య కార్యకలాపాలను సమర్థ వంతంగా సమన్వయంచేయడంలో,సమస్యలను వేగంగా పరిష్కరించడంలో కలెక్టర్, ఇతర అనుబంధ శాఖల మద్దతు కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఈస్ట్ గోదావరి జిల్లా తరఫున ఆరోగ్య శాఖ అందించిన అద్భుత ఫలితాలకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఇదే ఉత్సాహంతో ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేస్తామని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ ప్రకటించింది.

# అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పరీక్షలు

- వైద్య ఆరోగ్య, స్త్రీ
- శిశు సంక్షేమ శాఖల సంయుక్త సమీక్ష




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ – స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్త కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో నమోదు అయిన ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయడం, వైద్య సేవలు అందించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. సమీక్ష సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మండలాల వారీగా మెడికల్ ఆఫీసర్లు అంగన్‌వాడి కేంద్రాల సందర్శన చేసి ప్రతి పిల్లవాడికి ఆరోగ్య పరీక్షలు చేయాలని తెలిపారు. తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలు, మితమైన పోషకాహార లోపం ఉన్న చిన్నారులు , పెరుగుదలలో కుంటుపడిన పిల్లలు వంటి వర్గాలను గుర్తించి వారికి తక్షణ చికిత్సలు, ప్రత్యేక పర్యవేక్షణ అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పిహెచ్‌సీ సిబ్బంది మరియు ఐసీడీఎస్ సిబ్బంది మధ్య సమన్వయం కీలకమని చెప్పారు. స్త్రీ– శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.శ్రీదేవి మాట్లాడుతూ, అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలు, మాతా – శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాలు, NTR ఆరోగ్య సేవలు, LCDC సర్వే, సాన్స్ సర్వే వంటి కార్యక్రమాల పురోగతిని డీఎంహెచ్‌వో సమీక్షించారు. అన్ని కార్యక్రమాలను 100శాతం లక్ష్య సాధనతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మామపై అల్లుడు దాడి

- మామ మృతి



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : న్యూస్. ధవళేశ్వరం గ్రామంలో ఎర్రకొండ ప్రాంతం నికి చెందిన తాపీ మేస్త్రీ భూకఅప్పల రాజు పై అతని అల్లుడు చప్పిడి నివాస్ దాడి చేయడంతో అప్పలరాజు (58)మృతి చెందాడు. వివరాలలోకి వెళితే ఎర్రకొండ ప్రాంతానికి చెందిన చప్పిడి ధన నాగమణి (22) అదే ప్రాంతానికి చెందిన నివాస్ (25) ఐదు సంవత్సరాల క్రితం ప్రేమించుకుని కులాంతర వివాహం చేసుకున్నారు. నివాస్ హైదరాబాద్‌లో అపార్టెమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తు న్నాడు. కొంతకాలంగా భార్య మీద అనుమానంతో కొట్టడం, తిట్టడంతో నాగమణి ఐదు నెలల క్రితం పుట్టింటికి వచ్చేసింది. ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ రమ్మనమని ఫోన్ చేయ దంతో నాగమణి వెళ్ళింది. అదేరోజు మళ్ళీ కొట్టుకోవడంతో తిరిగి ఇద్దరూ కలిసి ధవళేశ్వరం వచ్చారు.ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మళ్లీ గొడవ జరిగింది.ఈ గొడవలో అడ్డు వచ్చిన మామగారిని గెంటివేయడంతో సిమెంట్ రోడ్డు తల వెనుక భాగానికి తగిలింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో వెక్కిళ్లు వచ్చి అప్పలరాజు చనిపోయాడని కుటుంబసభ్యులు పిర్యాదు చేశారు. ముద్దాయి అయిన అల్లుడును అదుపులో తీసుకుని ఎస్.సి,ఎస్ టి కేసు రిజిస్టర్ చేసినట్లు ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టీ గణేష్ తెలియచేసారు.

## దళితులు రాజ్యాధికారం కోసం ప్రధాని పదవి చేపట్టే సత్తా ఉంది



సామర్లకోట, మేజర్ న్యూస్ : దళితులకు రాజ్యాధికారం ఇక్కడే ఉంది. భారత దేశ వ్యాప్తంగా సుమారు 982 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. లోక్ సభ లో 131(84 ఎస్సి47 ఎస్టీ) మంది ఎంపీలు ఉన్నారు. వీళ్ళంతా ఒక కూటమి లేదా సంఘం గా ఏర్పడి ప్రధాన మంత్రి పదవిని డిమాండ్ చేస్తే జీవిత కాలం ఎస్సీ ఎస్టీ లే ఈదేశాన్ని పాలిస్తారు. అంటే డా!! అంబేద్కర్ గారి మాటల్లో మన ఎస్సీ ఎస్టీ ఎంపీ లు, ఎమ్మెల్యే లను మన కొరకు మాట్లాడు విధంగా మార్చుకోవాలి దానికి ప్రణాళిక రూపొందించుకోవాలి. వర్గీకరణ, రాజ్యాధికారం అనే నిరుపయోగంమైన సందేశాలు, సెమినార్లు కట్టిపెట్టి దళితులుకు ప్రధాన మంత్రి పదవి వచ్చే వరకు కృషి చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని జిల్లా దళిత సంఘం నాయకులు బి. రత్నం కోరారు.దేశ వ్యాప్తంగా వివిధ పార్టీలలో ఉన్న దళిత ఎంపీ లు ఎమ్మెల్యే లు ఐక్యత గా ఉంటే అగ్రవర్ణ పార్టీలు వద్ద మోకారిల్లాల్సిన అవసరం ఉండదని దళిత మేధావి వర్గాలు అంటున్నాయి.

## ఈ నెల 23న కాకినాడలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నెల 23న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు జిల్లాస్థాయిలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 3.30 నిమిషాలకు కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద హాలులో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ అన్ని విభాగాల అధిపతులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర పండుగగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు

**- జిల్లా స్థాయిలో నవంబర్ 23న జిల్లా నుంచి సచివాలయం స్థాయి వరకు ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు**
**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వంద సంవత్సరాల పుట్టిన రోజు సందర్భంగా శతజయంతిని రాష్ట్ర పండుగగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ శాఖ, శ్రీ సత్య సాయి గురుకుల పాఠశాల, విద్యా శాఖ, సంగీత కళాశాల, సమాచార & పౌర సంబంధాల శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీ (ఆదివారం) శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలను జిల్లా, డివిజన్, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండల, సచివాలయ స్థాయిల్లో అధికారికంగా శత జయంతి నీ అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాలను నవంబర్ 19 నుండి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా 23వ తేదీ న పుట్టపర్తి సత్య సాయి బాబా జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. వాటికి సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు.

–కలెక్టర్ సూచించిన ముఖ్యాంశాలు : శ్రీ సత్యసాయి బాబా జీవితం, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు చేరవేసే విధంగా కార్యక్రమాలుచేపట్టాలి.ప్రతికేంద్రంలో బాబా చిత్రపటానికి పుష్పమాలలు సమర్పణ చేసి,కార్యక్రమాల ఫోటోలను నిర్దిష్టంగా అప్‌లోడ్ చేయాలి.ప్రేమ,సేవ,శాంతిసందేశాలనుప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాల కు ప్రాధాన్యం ఇవ్వాలి.జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ హాలులో ఉదయం 10 గంటలకు అధికారికంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొనున్నారనీ తెలిపారు.డివిజన్ మరియు మండల కేంద్రాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించాలన్నారు. శ్రీసత్యసాయి బాబా బోధనలు ప్రేమ, సేవ, సాంత్వన, మానవత్వం పట్ల అపారమైన విలువలను మనకి అందించాయన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగే ఈశతజయంతి ఉత్సవాలు ప్రజలకు ఆధ్యాత్మిక దిక్సూచిగా నిలుస్తాయని, 'వసుధైవ కుటుంబకం' భావనను బలపరుస్తాయని అన్నారు. సేవా దళసభ్యులు, భక్తులు, వివిధ సంస్థలు కలిసి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస్‌రావు, శ్రీ సత్యసాయి గురుకుల పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ సుందర్, డివిజనల్ పీఆర్వో ఎం.లక్ష్మణా చార్యులు, డిప్యూటీ తహసిల్దార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# బిపిఎస్ పథకంపై విస్తృత ప్రచారం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా బిల్డింగ్ పర్మిట్ స్కీమ్ (బిపిఎస్) పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలు పథకం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ సూచించారు. శనివారం తాడేపల్లి నుండి సీడీఎంఏ కార్యదర్శి పి. సంపత్ కుమార్‌తో కలిసి ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను వసూళ్లు, బిపిఎస్ స్కీమ్ అమలు, పురమిత్ర యాప్ డౌన్‌లోడ్ తదితర అంశాలను ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆస్తులపై ఉన్న పన్ను బకాయిల వసూళ్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బిపిఎస్ పథకం ప్రజలకు చేరువయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

మార్చి 11,2026లోగా ఈ స్కీమ్‌ను వినియోగించేలా కమిషనర్లు కృషి చేయాలన్నారు. సమీక్ష అనంతరం కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, బిపిఎస్ పథకం పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, ఎస్.ఈ. పి.వెంకట్రావు, ఏసీపీ శ్రీధర్ తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## కాకినాడ పరిశుభ్రత కోసం

# ప్రజల సహకారం అవసరం

**- ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తడి – పొడి చెత్తను వేర్వేరుగా అందజేసి సహకరించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా పర్లోపేటలో గల సాగరిగేషన్ ప్లాంటును, అనంతరం డంపింగ్ యార్డ్‌ను కమిషనర్ సందర్శించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న సేంద్రియ ఎరువును త్వరితగతిన తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎరువు తరలింపు వేగం పెరిగితే కొత్త చెత్తను డంప్ చేసేందుకు యార్డ్‌లో తగిన స్థలం లభిస్తుందని ఆయన తెలిపారు. అలాగే, సంజయ్‌నగర్ నుంచి పాత పోర్ట్ రైల్వే స్టేషన్ వరకు రహదారి నిర్మాణం మరో వారం రోజుల్లో ప్రారంభం కానుండటంతో, చెత్త డంపింగ్ కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలనుఅధికారులుతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజా ట్యాంక్ సమీపంలోని అన్నక్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ పరిశీలించారు. ఐదు రూపాయలకే అందిస్తున్న అల్పాహార ప్రమాణాలు సరిగ్గా పాటించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రజలకు ఆహారం అందించాలంటూ సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, డి.ఈ.ఆదినారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాలో 31 మంది ఎంపిక




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో శనివారం జరిగిన ఉద్యోగ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 31 మంది ఎంపికయ్యారు. లక్సోన్స్ బేబీ వరల్డ్‌లో 13, జస్ట్ డయల్‌లో 1, ఎస్బిఐ కార్డ్సులో 13, జెప్టో 4 వెరసి మొత్తం 31 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైనవారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందినవారు మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యం, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 15న ఆంధ్ర, తెలంగాణ క్రీస్తు సంఘాల సువార్తీకుల సహవాస కూడిక



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 15న సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆల్ ఇండియా చర్చిస్ ఆఫ్ క్రైస్ట్ ఆధ్వర్యంలో రంపచోడవరం క్రీస్తు సంఘం వద్ద 16వ ఆంధ్ర, తెలంగాణ క్రీస్తు సంఘాల సువార్తికుల సహవాస కూడిక ఏర్పాటు చేశామని, సువార్తీకులు అందర్నీ ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు బి.జాన్ రత్నం శనివారం విలేకరులకు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ సువార్తికుల సహవాస కూడికలో సీనియర్ సువార్తికులు దేవుని వాక్యాన్ని ప్రకటిస్తారని, ఆల్ ఇండియా చర్చిస్ ఆఫ్ క్రైస్ట్, ఓవర్సీస్ బోర్డ్స్, ఆర్గనైజేషన్ బోర్డ్స్, ఫైనాన్స్ బోర్డ్స్, కమ్యూనికేషన్ బోర్డ్స్, బెనెవోలాన్స్ బోర్డ్స్ 5 బోర్డు కమిటీ సభ్యులు పాల్గొంటున్నారని, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో క్రీస్తు సంఘాల్లో పని చేస్తున్న సువార్తికులు అందరూ పాల్గొనాలని రంపచోడవరం క్రీస్తు సంఘం సువార్తీకులు జాన్ రత్నం విజ్ఞప్తి చేసారు.

# భక్త జనంతో పులకించిన వాడపల్లి దివ్య క్షేత్రం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం భక్త జనంతో పులకించింది. చందన స్వరూపుడు శ్రీనివాసుడుగా స్వామివారు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు.ఆలయ ఆవరణ అంతా భక్తులగోవిందనామ స్మరణతో మార్మోగింది. స్వామివారికి సుప్రభాత సేవ నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా, వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు.తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణఅనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.53 లక్షలు సమకూరింది.ఆలయంలోనిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఓటరు ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇవ్వాల్సిందే



**శంఖవరం, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలను ఏవిధమైన తప్పులు లేకుండా 100 శాతం పూర్తి ఖచ్చితత్వంతో రూపొందించాలని శంఖవరం మండల తహసీల్దార్ అల్లాడి తాతారావు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ఉండేలా సరి చూసేందుకు, సరి చేసేందుకు, దిద్దుబాట్లు, మార్పులు, చేర్పులు చేసేందుకు భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి తనిఖీ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం చక్కగా ఉపయోగ పడుతుందని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల మ్యాపింగ్ గురించి ఎలక్షన్ సూపర్వైజర్లకు, బూత్ లెవెల్ అధికారులు అందరికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో మిగతా సిబ్బందికి తాతారావు మార్గనిర్దేశం చేశారు. సాధారణంగా ఏటా స్పెషల్ సమ్మరీ రివిజన్ జరుగుతుంది. అందులో కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను విధిగా తొలగించడం, చిరునామా మార్పు వంటివి చేస్తామని, అయితే ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దానికంటే చాలా విస్తృత మైనదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రతి ఇంటినీ సందర్శించి, ఇంటింటిలోని అన్ని ఓట్లనూ విధిగా తనిఖీ చేయాలనీ, ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను సేకరించి, ధృవీకరించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల జాబితాలోని పేర్లు యధావిధిగా కొనసాగాలంటే ప్రస్తుతం ఉన్న ప్రతీ ఓటరు నుండి ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి, ఎన్నికల బూత్ లెవెల్ అధికారులు తీసుకోవాలని.

ఈ ప్రక్రియలో ప్రతీ ఓటరు పేరునూ ఆ రాష్ట్రంలో గతంలో జరిగిన చివరి ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటరు జాబితాతో లింక్ చేయాలని, పాత జాబితాలతో ఓటర్ల పేర్లు, తల్లి, దండ్రులు, బంధువుల పేర్లు లింక్ చేయాలనీ, అలా లింక్ కాని పక్షంలో ఓటరు పౌరసత్వాన్ని, వయస్సును, నివాసాన్ని నిరూపించే అవసరమైన సవివర పత్రాలను ఓటర్ల నుంచి తీసుకోవాలని, నకిలీ, పునరుక్తి నమోదులను, మృతుల పేర్లను తొలగించాలని, అర్హులైన పౌరుల ఎవరి పేర్లనూ ఓటర్ల జాబితా నుంచి మినహాయించకుండా చూడాలని, ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని తాహసిల్దార్ అల్లాడి తాతారావు సవివరంగా ఎన్నికల అధికార్లకు నొక్కి వక్కాణించి చెప్పారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు వెంకన్న ఆలయం నూతన పాలకవర్గం నవంబర్ 22వ తేదీ శనివారం కొలువు తీరింది. దేవాదాయ శాఖ తణుకు డివిజన్ ఇన్స్పెక్టర్ జి.సత్య వరప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకమండలి చైర్మన్‌గా రంగినీడి కమలాదేవి సభ్యులుగా ఎడ్లపల్లి అంజిబాబు, దాసరి మని, మిరియాల సత్యవతి, వేండ్ర నాగలక్ష్మి, వసంతాడ బుజ్జి, గుత్తుల అనంతలక్ష్మి, కలగా శ్రీ వెంకట సుబ్రహ్మణ్యం, ఆకుల గణపతి, కానూరు కృష్ణ, గారపాటి మురళీకృష్ణ లు ఎక్స్ అఫీషియ మెంబర్ గా ఆలయ అర్చకులు వాడపల్లి లక్ష్మీ నరసింహ కేశవరావులు పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ కూటమి నాయకులు రంగినీడి కట్లయ్య, రంగినీడి గంగాధర్ రావు, పొపొప్పు సూర్య నాగేశ్వరరావు, గటికప్పు గంగాధర్ కుమార్, పులపర్తి తాతబ్బాయి, బొలిశెట్టి ప్రసాద్, బొలిశెట్టి రామకృష్ణ, కర్రి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి సంక్షేమాల కోసమే కూటమి ప్రభుత్వం



సామర్లకోట, మేజర్ న్యూస్ : పేద ప్రజల అభివృద్ధి సంక్షేమాల కోసమే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబులు తెలిపారు. సామర్లకోట రైతు భవన్ లో శనివారం గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణ పథకాన్ని అందిస్తామని ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. సామర్లకోట పట్టణ పరిధికి చెందిన 156 మందికి గృహ నిర్మాణం అనుమతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, అందుగుల మణికుమారి, బలుసు వాసు, సరోజ వాసు, మంచెం సాయిబాబు,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవం

**- ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగంలో అతిథి ఉపన్యాసం**



**కాకినాడ,మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఏఆర్ - సిఐఎఫ్ఈ కాకినాడ నుండి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె. శ్యామల రిసోర్స్ పర్సన్‌గా హాజరై, "ఆక్వాకల్చర్‌లో ఆప్టిమల్ వాటర్ క్వాలిటీ పారామీటర్స్" అనే అంశంపై విద్యార్థులకు సమగ్రమైన మార్గదర్శనం అందించారు. డాక్టర్ శ్యామల నీటి నాణ్యతలో, ద్రవీభవించిన ఆమ్లజని, ఉష్ణోగ్రత, అమోనియా, నైట్రైట్, సాలినిటీ వంటి కీలక పారామీటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ, ఇవి చేపల పెంపకం, ఆరోగ్యం, ఉత్పాదకతపై చూపే ప్రభావాన్ని ఉదాహరణలతో వివరించారు. ఆధునిక ఆక్వాకల్చర్‌లో శాస్త్రీయ పద్ధతులు, మానిటరింగ్ టూల్స్ ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు అవగాహన చేశారు. కార్యక్రమాన్నిలో ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగాధిపతి డా. కె.ఎన్. మూర్తి ఈ సందర్భంగా విద్యార్థులకు శాస్త్రీయ జ్ఞానం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన చెప్పారు. రిసోర్స్ పర్సన్ డా. శ్యామల కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆదిత్య విద్యాసంస్థలు తరచూ ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులప్రాయోగికజ్ఞానాన్ని పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ అభినందించారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభస్వామిని శని వారం వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈసందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూప్రత్యేకదర్శనం టికెట్ల ద్వారా రూ.1,32, 900/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.48,762/-లు, కేశఖండన ద్వారా రూ.9,560/-, తులాభారం ద్వారా రూ.250/- లడ్డూ ప్రసాదాల ద్వారారూ.21,330/-మొత్తం రూ.2,12,802/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉద యం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థితికి చేరాలి

**- ప్రిన్సిపల్ సునీత**



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డేను శనివారం సాయిబాబా మెట్ట ప్రాంతంలో ప్రకృతి ఒడిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి.సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెవివే విద్యార్థులకు అన్ని విధాల అవసరమైన విద్యాబోదనకు సంబందించిన వనరులు ఉన్నాయని ఇంకా ప్రభుత్వం నుండి పిఎం ఉషాలో భాగంగా బెంచ్‌లు, టేబుళ్లు ప్రయోగ శాల పరికరాలు వస్తున్నాయని వీటిని సవ్యంగా ఉపయోగించుకొని కస్టపడి చదివి ఉన్నత స్థితికి చేరాలని కోరను. దీనిలో భాగంగా సంప్రదాయ బద్దంగా కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అరటాకులలో మంచి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్ధులు ఆటపాటలతో చల్లని ప్రకృతిలో చాలా ఉల్లాశంగా గడిపారు. విద్యార్ధులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డిగ్రీలో ప్రవేశం పొంది ఇంటర్మీడియట్‌లో అత్యదిక మార్కులు సాదించిన విద్యార్ధులకు బహుమతులుఅందజేశారు.కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె.సురేశ్ వి.రామరావు,శ్రీ లక్ష్మి, శ్రీవీరభద్ర రావు, డా.బంగార్రాజు, సతీశ్, కుమారి మేరీ రోజలీనా, రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ,ధర్మరాజు, దివ్య,రామలక్ష్మి కమల,కళావతి,పెద్దసంఖ్యలోవిద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

## మందేశ్వర ఆలయంలో కేరళ డీజీపి పూజలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని మందపల్లి గ్రామంలో వేంచేసిన మందేశ్వర(శనేశ్వర)స్వామి వారిని కేరళ రాష్ట్ర డీజీపి రావడ ఆజాద్ చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసారు. అనంతరం దేవస్థానం సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణధికారి దారపురెడ్డి సురేష్ బాబు వారిని శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదములు అందజేశారు.